నర్సింహులపేట: పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

నర్సింహులపేట, నవంబర్ 3: ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల పంటకు మద్దతు ధర వస్తుందని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రాంచంద్రూనాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని పడమటిగూడెం శివారులోని బాలాజీ కాట్ స్వీన్ ఇండస్ట్రీస్‌లో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రాంభించి మాట్లాడారు. దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందన్నారు. పత్తి బీబీ బన్ని, బ్రహ్మ రూ.7,521, బీబీ ఎస్‌పీఎల్ రూ.7,471, ఎంఈసీహెచ్ రూ.7,421తో కొనుగోలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పత్తిలో తేమశాతం లేకుండా రైతులు చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో తొర్రూరు మార్కెట్ కమిటీ కార్యదర్శి నిరంజన్, సీసీఐ విజేందర్ రెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

దంతాలపల్లి : మండలంలోని బీరిశెట్టిగూడేనికి చెందిన మొగలగాని సోమయ్య, పంతులు తండాకు చెందిన ధరావత్ రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్ ఆదివారం పరామర్శించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుగులోత్ భట్టునాయక్, సతీశ్, యాకన్న, గురుపాల్ రెడ్డి, లింగరెడ్డి, జానీపాషా, రవీందర్, గిర్వాణి, రాములు, సురేశ్ ఉన్నారు.

అన్యాయం చేయాలని చూస్తే తరిమికొడతాం

మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్

పాదయాత్రకు స్వాగతం పలుకుతున్న నాయకులు

గూడూరు, నవంబర్ 13: ఎస్సీ వర్గీకరణ పేరుతో మాలలకు అన్యాయం చేయాలని చూస్తే పొలిమేర దాక తరిమికొడుతామని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ హెచ్చరించా రు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా సుధాకర్ ఆధ్వర్యంలో చేపట్టిన మాలల మహాపాదయాత్ర ఆదివారం సాయం త్రం గూడూరుకు చేరుకున్నది. ఈ సందర్భంగా వందలాదిగా తరలి వచ్చి సుధాకర్‌కు స్వాగతం పలికారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగంణంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద రోడ్డుషోలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ చేపట్టిన రోజు ప్రజాస్వామ్యానికి చీకటి రోజని, అంబేద్కర్ ఆశయాలపై గొడ్డలి పెట్టు అన్నారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలంతా ఐక్యంగా పోరాడాలని పాదయాత్ర ముగింపు రోజున డిసెంబర్‌లో హైదరాబాద్‌లో నిర్వహించనున్నబహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం రమేశ్, జిల్లా సలహాదారుడు చీదురు వెంకన్న, మండల అధ్యక్షుడు చీదురు హరీశ్, జిల్లా నాయకులు విజయ్, ఎడ్ల రమేష్, తవ్వల జయపాల్, మండల నాయకులు చిట్టిబాబు, సారయ్య, వెంకన్న, యాదగిరి, ఉపేందర్, స్వామి, పీ వెంకన్న, రాములు, వీరమల్లు, వీరస్వామి, శ్రీనివాస్, ఈరయ్య, బీ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

సమావేశంలో మాట్లాడుతున్న అప్పిరెడ్డి

గార్ల, నవంబర్ 3: గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల ఐదు నెలల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని జీపీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండ్ల అప్పిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జీపీ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 6న మహబూబాబాద్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని కోరారు. కార్మికులకు ప్రతి నెలా వేతనాలు చెల్లిస్తూ, నెలకు రూ.26వేల వేతనం ప్రకటించాలన్నారు. 51వ జీవోను సవరించి జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లిస్తూ, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్మికుడు మృతిచెందితే రూ.30 వేలు ఇవ్వాలని, ప్రతి కార్మికుడికి పంచాయతీ నిధుల నుంచి రూ.10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రతి జీపీకి ఆరుగురు సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల నాయకులు దశగిరి, దాసు, కిశోర్ రమేశ్, వీరస్వామి, మహేశ్, శ్రీను, భద్రు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.

NTW-326503

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

పాఠశాలల సమస్యలపై నిరంతర పోరాటం

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 3: కులవివక్ష వ్యతిరేక పోరాట సమితి(కేవీపీఎస్) ఆధ్వర్యంలో అనేక మార్లు ఉద్యమించినందునే విద్యార్థులకు మెస్ చార్జీలు పెరిగాయని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రీ మెట్రిక్‌లో మూడు నుంచి ఏడో తరగతి విద్యార్థులకు మెస్ చార్జీలు పెరిగాయని, కానీ ధరలకు అనుగుణంగా పెంలేదన్నారు. నిరంతరం ప్రభుత్వ పాఠశాలల సమస్యల పై కేవీపీఎస్ పోరాటం చేస్తుందన్నారు. సమావేశంలో దుడ్డెల రామ్మూర్తి, జిన్నా లచ్చయ్య, మహేందర్, వెంకన్న పాల్గొన్నారు.

మట్టి అక్రమ రవాణా

- డంపింగ్ యార్డు నుంచి యేథేచ్ఛగా తరలింపు
- పట్టించుకోని అధికారులు

నర్సింహులపేట, నవంబర్ 3: భారీ వర్షాల వల్ల చెరువులు, కుంటలు గండి పడడంతో ఐబీ అధికారులు టెండర్లు పిలిచారు. పనులు దక్కించుకున్న గుత్తేదారులు అనుమతులు లేకుండా ప్రభుత్వ భూముల్లోని మట్టిని తరలించుకుపోతున్నారు. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలోని జయపురం శివారు అన్నసాని కుంట గండి పూడ్చేందుకు గుత్తెదారులు రూ.3.77లక్షలకు వేలం దక్కించుకున్నారు. గతంలో తండాల ప్రజలు, విద్యార్థులు గ్రామాలకు వచ్చేందుకు తాత్కాలింకగా ఐబీ అధికారులు మట్టి పోశారు. కట్ట దారి సక్రమంగా లేకపోవడంతో రెండు రోజులుగా గ్రామ పంచాయతీకి సంబంధించిన డంపింగ్ యార్డు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్నారు. దీంతో ఎంపీవో యాకయ్య పోలీసులకు ఫిర్యాదు చేయగా, జేసీబీ, ట్రాక్టర్లర్లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లే సమయంలో ఓ అధికారి జేసీబీ, ట్రాక్టర్లను స్టేషన్‌కు తీసుకెళ్లకుండా నివారించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కుంట గండి, పూడ్చే ప్రదేశంలో ఐబీ అధికారిగానీ, సంబంధిత సిబ్బంది ఎవరూ లేకపోవడంతో పనులను నామమాత్రంగా చేస్తున్నారని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

జయపురం డంపింగ్ యార్డు నుంచి జేసీబీతో మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లు

ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తా

అనుమతి లేకుండా గ్రామపంచాయతీ పరిధిలోని డంపింగ్ యార్డు నుంచి మట్టిని తరలిస్తున్న విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశాం. మట్టి తరలిస్తే చర్యలు తీసుకుంటాం. ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తా. అనుమతులు లేకుండా మట్టి తరలించవద్దు.

–కే యాకయ్య, ఎంపీవో

నేటి నుంచి మిషన్ భగీరథ నీటి సరఫరా బంద్

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 3: మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులకు నేటి నుంచి బుధవారం వరకు మూడు రోజుల పాటు మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణానికి నీటి సరఫరా చేసే 900 ఎంఎండబ్ల్యూ ఎస్‌సీ పైపులైన్ కలెక్టరేట్ సమీపంలో పగిలినందున తక్కువ నీటి సరఫరా అవుతున్నదని, త్వరితగతిన పనులు పూర్తి చేసి యథావిధిగా నీరు సరఫరా అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పట్టణంలోని ప్రజలు సహకరించాలని కోరారు.

మొబైల్ హోటల్ వాహనం దగ్ధం

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 3: మానుకోట పట్టణంలోని నర్సంపేట రోడ్డులో మొబైల్ హోటల్ వాహనం దగ్ధమైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన గాజుల ప్రవీణ్ రెండేళ్లుగా నర్సంపేట రోడ్డులో మొబైల్ హోటల్ నిర్వహిస్తున్నాడు. ఆదివారం సాయంత్రం రాగానే గ్యాస్ సిలిండర్ తీసి సామాన్లు బయట పెట్టిన కొద్ది సేపటికి గ్యాస్ లీకై మంటలు చెలరేగి వాహనానికి అంటుకున్నాయని పేర్కొన్నారు. స్థానికులు అప్రమత్తమై ఫైరింజన్‌కు ఫోన్ చేసి సమాచారం అందించారని, ఈలోపే స్థానికులు మంటలను ఆర్పివేసినట్లు తెలిపారు. ఎలాంటి ప్రమాదం జరగలేదని, వాహనంలోని సామగ్రి కాలిపోయినట్లు పేర్కొన్నారు.

పట్టణ శివారులో మతిస్థిమితం లేని యువతి

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 3: మతిస్థిమితం లేని ఓ యువతి మానుకోట పట్టణ శివారులోని హోటల్లలో తిరుగుతున్నదని ఆదివారం రూరల్ పోలీసులు తెలిపారు. ఆ యువతికి సంబంధించిన వివరాలు ఏమీ చెప్పలేకపోతున్నదని, ప్రస్తుతం పట్టణంలోని సఖీ సెంటర్‌లో ఉంచినట్లు పేర్కొన్నారు. యువతికి సంబంధించిన వివరాలు తెలిసిన వారు 87126 56950 సెల్ నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

ఘనంగా కార్తీక దీపోత్సవం

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 3: పట్టణంలో ఆదివారం నుంచి లక్ష్మీవేంకటేశ్వర ట్రస్ట్ ఆధ్వర్యంలో పీఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో కార్తీక దీపోత్సవాన్ని ఘనంగా ప్రారంభించారు. ట్రస్ట్ ఏర్పడి పదేళ్లయిన సందర్భంగా మూడు రోజులపాటు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. జిల్లా నుంచి అనేక మంది మహిళలు గణపతి పూజలో పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న కారు

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 3: విద్యుత్ స్తంభాన్ని కారు డీకొన్న ఘటన పట్టణంలో శనివారం రాత్రి జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. కురవి నుంచి మానుకోటకు వేగంగా వస్తున్న గుర్తు తెలియని కారు ఎమ్మార్వో సెంటర్‌లో విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్నది. దీంతో రోడ్డు పక్కనే ఉన్న టీస్టాల్ వైపు కారు దూసుకుపోయినట్లు పేర్కొన్నారు. టీస్టాల్‌లో సామాన్లు చెల్లాచెదురై పగిలిపోయినట్లు తెలిపారు. కారు డ్రైవర్‌పై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

మృతుడి కుటుంబానికి రెడ్యానాయక్ పరామర్శ

కురవి: మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న రెడ్యానాయక్

కురవి(సీరోలు)/దంతాలపల్లి, నవంబర్ 3: సీరోలు మండలం వస్రాం తండాకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు డీఎస్ రమేశ్ తండ్రి శంకర్(55) అనారోగ్యంతో మృతిచెందాడు. అతడి మృతదేహంపై ఆదివారం డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ఆయన వెంట కాంపెల్లి సొసైటీ చైర్‌పర్సన్ కొండపల్లి శ్రీదేవి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట లాలయ్య, యూత్ రాష్ట్ర నాయకుడు గుగులోత్ రవినాయక్, మాజీ ఎంపీటీసీలు భోజ్యానాయక్, వీరన్న, వెంకన్న, సరియా, రాందాస్, సురేందర్, వీరేందర్, శ్రీనివాస్, ఉపేందర్, కల్యాణ్, వీరు ఉన్నారు. అదేవిధంగా తాళ్లసంకీస గ్రామంలో తాళ్లూరి శేషమ్మ మృతిచెందగా బాధిత కుటుంబ సభ్యులను రెడ్యానాయక్ ఓదార్చారు. అదేవిధంగా దంతాలపల్లి మండలంలోని జాలుబావుల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన కొండ మంజుల కుటుంబాన్ని అదివారం డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ పరామర్శించారు. మంజుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ధర్మారపు వేణు, నాయకులు నాగిరెడ్డి వెంకట్‌రెడ్డి, దండ సతీశ్, కొంపెల్లి వెంకన్న, మద్దుల రాంరెడ్డి ఉన్నారు.

పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

ఎస్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పర్వతరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న పర్వతరెడ్డి

తొర్రూరు, నవంబర్ 3: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఎస్‌టీయూ అలుపెరుగని పోరాటాలు చేస్తున్నదని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం పర్వతరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రాథమిక పాఠశాలలో జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరాచారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేలో ప్రాథమిక పాఠశాలలోని ఉపాధ్యాయులకు విధులు కేటాయించడం వల్ల విద్యార్థులకు నష్టం జరుగుతుందన్నారు. పీఎస్ టీచర్లతో పాటు హైస్కూల్ టీచర్లను సర్వేలో భాగస్వామ్యం చేసి పాఠశాలల నిర్వహణకు ఆటంకాలు లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులు, పీఆర్సీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరారు. టీచర్స్ ఎమ్మెల్సీలో రాష్ట్ర జాక్టో నిర్ణయం మేరకు ఎస్‌టీయూ పనిచేస్తుందని తెలిపారు. సమావేశంలో ఎస్‌టీయూ నాయకులు సదానందగౌడ్, ఎం యాకూబ్‌రెడ్డి, తండాల చంద్రప్రకాశ్‌గౌడ్, శ్రీనివాస్, కుమార్, రవి పాల్గొన్నారు.

పాఠశాలల వేళల్లో మార్పులు చేయడం సరికాదు

కురవి(సీరోలు), నవంబర్ 3: కులగణన కోసం పాఠశాలల వేళల్లో మార్పులు చేయడం సరికాదని టీపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి సజ్జనము విద్యాసాగర్ అన్నారు. ఆదివారం సీరోలు మండల కేంద్రంలో నిర్వహించిన మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. మొన్నటి వరకు దసరా సెలవులు, ఇప్పుడు ఒక్కపూట బడి నడపడం వల్ల బోధన కుంటు పడుతుందని, ప్రాథమిక విద్య పూర్తిగా దెబ్బతింటుందన్నారు. దీని ప్రభావం వచ్చే విద్యా సంవత్సరంపై, అడ్మిషన్లపై పడుతుందన్నారు. సమావేశంలో టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు బాబూరావు, వీరేందర్, సునీల్, వేణు, మనోహర్, రహీముద్దీన్, రవీందర్, రమేశ్ పాల్గొన్నారు.

బోధనకు ఆటంకం కలిగించొద్దు

డోర్నకల్: బోధన ప్రక్రియకు ఆటంకం కలుగకుండా కులగణన సర్వే చేయాలని డోర్నకల్ మండల టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ అజీజ్, ప్రధాన కార్యదర్శి శివప్రసాద్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు మాత్రమే డ్యూటీ వేసి ఒకపూట బడి నడిపి మధ్యాహ్నం సర్వే చేయడం సాధ్యం కాదన్నారు. వ్యవసాయ పనుల రోజుల్లో పిల్లలను మధ్యాహ్నం ఇంటికి పంపడాన్ని తల్లిదండ్రులు అంగీకరించరన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎమ్మెల్సీ ఓటు కోసం టీచర్లు వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అలుగుబెల్లి నర్సిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల డోర్నకల్ కాంప్లెక్స్ ఇన్‌చార్జులు, నాయకులు సోమనబోయిన శ్రీను, శంకర్, అమీన్, సాహెబ్ అలీ, రామకృష్ణ, రాములు అమీనా, వెంకన్న, శకుంతల, స్నేహలత, గ్రేసమ్మ, సారలమ్మ, లక్ష్మీప్రసాద్, వరలక్ష్మి, బుచ్చయ్య, సీతారాములు, దస్తగిరి, రాజశేఖర్ పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్ దంపతులు

సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు

కేసముద్రం, నవంబర్ 3: మండలంలోని ధన్నసరి గ్రామ శివారులో ఫారెస్టు ఉసరి వనంలో ఆదివారం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్‌లోని మహాలక్ష్మీ గణపతి సేవాట్రస్టు ఆధ్వర్యంలో 108 దంపతులు సామూహిక వ్రతాల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ –ఉమ దంపతులు పాల్గొని పూజలు చేశారు. పూజా కార్యక్రమాల్లో డీసీసీ అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, సింగిల్ విండో వైస్‌చైర్మన్ అంబటి మహేందర్‌రెడ్డి, మహాలక్ష్మీ గణపతి సేవా ట్రస్టు సభ్యులు ఎస్‌వీ నాగేశ్వర్‌రావు, శ్రీరంగం రామారావు, సోమ శ్రీనివాస్, సామ రాంబాబు, మడూరి రమేశ్ పాల్గొన్నారు.

మానుకోట మార్కెట్ కమిటీ పాలకవర్గం ఎన్నిక

చైర్మన్ సుధాకర్

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 3: మానుకోట వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని నియమిస్తూ రాష్ట్ర వ్యవసాయ సహకార, మార్కెట్‌శాఖ ప్రభుత్వ కార్యదర్శి రఘునందన్‌రావు ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా జిల్లాలోని సీరోలు మండల కేంద్రానికి చెందిన ఇస్లావత్ సుధాకర్, వైస్‌చైర్మన్‌గా పట్టణానికి చెందిన వ్యాపారవేత్త మదన్‌గోపాల్ లోయను నియమించారు. సభ్యులుగా ఆవుల కందయ్య, బాదావత్ బిక్కునాయక్, బండి శైలజ, బట్టు నర్సయ్య, సాదనాల వెంకటేశ్వర్లు, తేజావత్ వెంకన్న, దేశెట్టి మల్లయ్య, సయ్యద్ ఖాసీం, సంపంగి సులోచన, బానోత్ రాములు, వేమిశెట్టి ఏకాంబ్రం, జంగాల నరసింహారావు, పీఏసీఎస్ చైర్మన్, జిల్లా మార్కెటింగ్‌శాఖ అధికారి, వ్యవసాయ సహాయ సంచాలకుడు, మున్సిపల్ చైర్మన్ నియమితులాయ్యారు.

'రాష్ట్రస్థాయి కళా ఉత్సవం'లో విద్యార్థి ప్రతిభ

ప్రశంసాపత్రంతో పవన్

నెల్లికుదురు, నవంబర్ 3: మండలంలోని మునిగలవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఇస్సంపల్లి పవన్ శనివారం హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి కళాఉత్సవంలో పాల్గొని డప్పు కళానైపుణ్యాన్ని ప్రదర్శించి ప్రశంసాపత్రం పొందినట్లు పాఠశాల హెచ్ఎం స్వప్న ఒక ప్రకటనలో తెలిపారు. పవన్ డప్పు కళా రంగంలో జిల్లాస్థాయిలో మంచి నైపుణ్యం ప్రదర్శించి ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని, అక్కడ కూడా ఉత్తమ ప్రతిభ కనబర్చి ప్రశంసాపత్రం అందుకోవడం అభినందనీయమన్నారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

కురవి, నవంబర్ 3: కుటుంబ కలహాల కారణంగా మనస్తాపానికి గురైన వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని బలపాలలో జరిగింది. ఎస్సై గంధ్రాతి సతీశ్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన పిట్టల ఉపేందర్(42) భార్యాభర్తల నడుమ జరిగిన గొడవల కారణంగా భార్య తల్లిగారింటికి వెళ్లింది. దీంతో మనస్తాపానికి గురైన ఉపేందర్ శనివారం రాత్రి ఉరేసుకొని మృతిచెందాడు. మృతుడి అన్న వీరన్న ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

రేపు రాష్ట్రస్థాయి గిరిజన సమ్మేళనం

కురవి, నవంబర్ 3: తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో గుగులోత్ ధర్మా ప్రథమ వర్ధంతి సందర్భంగా ఈ నెల 5న ఖమ్మంలో రాష్ట్రస్థాయి గిరిజన సమ్మేళనం నిర్వహించనున్నట్లు రాష్ట్ర కమిటీ సభ్యుడు మాలోత్ కిషన్‌నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని తండాల్లో గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ధర్మనాయక్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గ్రామాలు, తండాల్లో గిరిజన హక్కుల కోసం పాదయాత్ర చేశారని, దాని ఫలితంగానే తండాలను జీపీలుగా ఏర్పాటు చేశారనన్నారు. భవిష్యత్‌లో గిరిజన సమస్యపై నిరంతరం పోరాటం చేస్తామన్నారు. మండల అధ్యక్షుడు బానోత్ దేవా, ధరావత్ తిరుపతి, శ్రీరామ్, రమేశ్, సీతారాం, రాజు, అచ్చమ్మ, కవిత పాల్గొన్నారు.

తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే మంచి భవిష్యత్

ఉద్యోగులను సన్మానిస్తున్న క్లబ్ ప్రతినిధులు

పెద్దవంగర, నవంబర్ 3: తల్లిదండ్రుల ప్రోత్సాహంతో, ఉపాధ్యాయుల మంచి నడవడికతో చదువులో, ఉన్నత భవిష్యత్ ఉంటుందని లయన్స్ క్లబ్ పూర్వ గవర్నర్ టీ లక్ష్మీనరసింహారావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సాయిగార్డెన్స్‌లో ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారిని, తల్లిదండ్రులను లయన్స్ క్లబ్ పెద్దవంగర ఆధ్వర్యంలో సన్మానించి మాట్లాడారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రతినిధులు రేణుక, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, సతీశ్, రవి, మధురెడ్డి పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న నాయకుడు

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 3: రాష్ట్రంలో వెంటనే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని ఎంఎస్‌పీ జాతీయ నాయకుడు మంద కుమార్, ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి భిక్షపతి అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీలు, కమీషన్ల పేరుతో కాల యాపన చేస్తున్నదని, రాష్ట్రం మాలల ఒత్తిడికి తలొగ్గి సుప్రీంకోర్టు తీర్పును ప్రభుత్వం దిక్కరిస్తోందన్నారు. రేవంత్‌రెడ్డిని నమ్మి మాదిగలు మోసపోవద్దని, టీచర్ ఉద్యోగాల సమయంలో సైతం రేవంత్‌రెడ్డి నిజస్వరూపం తెలిసిందన్నారు. ఇప్పుడున్న ఉద్యోగాలు కూడా మాదిగలకు రాకుండా వర్గీకరణ చేయకుండా కాలయాపన చేస్తున్నారని, భవిష్యత్ తరాలకోసం ప్రభుత్వంపై యుద్ధం చేయాలన్నారు. సమావేశంలో గుగ్గిళ్ల పీరయ్య, అనిల్, సాంబయ్య, ఎల్లయ్య, ప్రవీణ్, రజియా, కత్తుల రేణుక, శ్రీను, మణెమ్మ, సంజీవ, సతీశ్ పాల్గొన్నారు.

కురవి: సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కురవి/ నెల్లికుదురు, నవంబర్ 3: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 1998–99 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. గురువులు వీరయ్య, మందుల శ్రీరాములు, కోటేశ్వర్‌రావు, బుక్క నాగరాజు, జానకీరాములును ఘనంగా సత్కరించారు. తోటి మిత్రులకు సహాయపడాలని, మంచి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. అదేవిధంగా నెల్లికుదురు మండలంలోని ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998–99లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వ హించారు. తమ టీచర్లను సన్మానించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, ఆనందంగా గడిపారు.

నెల్లికుదురులో పూర్వ విద్యార్థులు

వర్షంతో మక్క పంటకు తీరని నష్టం

ఆరబోసి